ప్రజాశక్తి

మంగళవారం 6 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

అర్జీలు పునరావృతం కానీయొద్దు..

అధికారులకు కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్పందనలో వచ్చే అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. స్పందన కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలను కలెక్టర్‌కు సమర్పించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం ఈ నెల 9వ తేదీన ఉన్నందున వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేకంగా రూపొందించిన గోడ పత్రికలు, కరపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. స్పందనలో వచ్చే అర్జీలు గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో వస్తున్న అర్జీలు సక్రమంగా పరిష్కరించకపోవడంతోనే పునరావృతం అవుతున్నాయన్నారు. ఇంటి స్థలాల దరఖాస్తుల నమోదు ప్రక్రియ తక్షణమే పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్.శ్రీధర్ తెలిపారు. రీ సర్వే ప్రక్రియ పూర్తయిన గ్రామాలలో రోవర్స్ యంత్రాలు వినియోగించి శాశ్వత ధ్రువ పత్రాలు సిద్ధం చేయాలన్నారు. ఇందుకోసం జిల్లాకు విడుదలైన రూ.80 లక్షల నిధులను వినియోగించుకోవాలని కోరారు. జిల్లాకు ఒక లక్ష ఆయుష్మాన్ భారత్, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు వచ్చాయన్నారు. వాటిని తక్షణమే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఆర్డీవోలు, ఎంపిడిఒలను ఆయన ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకటరమణ, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లోనైనా నిధులు దక్కేనా.?

- పరిహారం కోసం 'వెలిగొండ' నిర్వాసితుల ఎదురుచూపులు
- భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకూ ఇదే పరిస్థితి
- తాగునీటి బిల్లులూ...భవనాల బిల్లులూ అన్నీ పెండింగే..
- మొదలైన శాసనసభ సమావేశాలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రాష్ట్ర శాసనసభ సమావేశాలు మొదలయ్యాయి. ఈ సమావేశాల్లోనే బడ్జెట్ కూడా ప్రవేశపెట్టనున్నారు. పద్దులతో ఆర్థిక శాఖ సన్నద్ధమవుతోంది. ఇప్పటికే కేటాయింపులు కూడా ప్రతిపాదనలు కూడా తయారయ్యి ఉంటాయి. ఏ శాఖకు ఎంతనేది బుధవారం నాడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తేలిపోనుంది. ఈ ప్రభుత్వం పెట్టే ఆఖరు బడ్జెట్ కూడా ఇదే.. అయితే ఈ సందర్భంగా జిల్లా అవసరాలు, కేటాయింపులపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. అందుకు మంత్రులు కూడా జిల్లాలో అవసరాలకు నిధులు తెచ్చేలా కసరత్తు చేయాలి. ప్రతిపాదనలు ఆశాజనకంగా ఉంటే పర్వాలేదు. కేటాయింపులు సరిగా లేకుంటే మళ్లీ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ప్రాధాన్యత రంగాలకు ఎక్కువ నిధులు అందేలా చూడాలి. జిల్లాలో ప్రస్తుతం ప్రారంభానికి సిద్ధంగా ఉన్న వెలుగొండ ప్రాజెక్టుకు కేటాయింపులే ఇప్పుడు కీలకం. ఈ నెలలోనే దీన్ని ప్రారంభిస్తున్నట్లు మంత్రి ఆదిమూలపు సురేష్ రెండ్రోజుల క్రితం కూడా వెల్లడించారు. అందుకు తగ్గట్టుగా నిధులు తేవాలి. ప్రధానంగా వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో ఉన్న నిర్వాసితులకు ప్యాకేజీలు ఇవ్వాల్సి ఉంది. సుమారు 7 వేల మంది నిర్వాసితులు వీటి కోసం ఎదురుచూస్తున్నారు. వన్ టైం సెటిల్‌మెంటు కింద ఒక్కో కుటుంబానికి రూ.12.50 లక్షలు నిర్ణయించారు. ఈ మొత్తం ఇవ్వాలంటే కనీసం రూ.1000 కోట్ల వరకూ కావాలి. పనులకూ బిల్లులు చెల్లించాలి. అయితే నిర్వాసితులదే ఇప్పుడు కీలక అంశం. ఎందుకంటే నిర్వాసితులను గ్రామాల నుంచి బయటకు తేకుండా ప్రాజెక్టును ప్రారంభించడం అంటే ఎన్నికల కోసం మొక్కుబడి వ్యవహారం తప్ప మరొకటి కాదు. నిర్వాసితులందరికీ ప్యాకేజీలు ఇచ్చాక అక్కడ నుంచి బయటకు తరలించాలి. వారికి పునరావాస కాలనీల్లో ఇళ్లు ఏర్పాటు చేయాలి. ఈ ప్రక్రియ కూడా నిధుల్లేక నత్తనడకన సాగుతోంది. ఐదేళ్ల నుంచి ఏటా దీన్ని ప్రారంభించాలని గడువు నిర్ణయించడం తప్ప ఆచరణలో సాధ్యం కాలేదు. కారణం పనులు పూర్తి కాలేదు. ఇటీవలే రెండో సొరంగం పూర్తి చేసినట్లు కాంట్రాక్టర్లు ప్రకటించారు. అయితే నీళ్ల వదిలేలా పూర్తిస్థాయిలో తవ్వకం జరగలేదనే చర్చ కూడా ఉంది. సొరంగం పూర్తిచేసినట్లు మాత్రం వెల్లడించారు. ఏదేమైనా రిజర్వాయర్ గర్భంలో ఉన్న నిర్వాసితులను ఖాళీ చేయించకుండా ప్రారంభం సాధ్యం కాని పనిగా ఉంది. ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించి వాని తరలించాకే ప్రారంభించాలని కోరుతున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఎలా ముందుకు పోతుందో చూడాల్సి ఉంది. మిగతా రంగాలకు నిధులు సమస్యగా మారింది. ఏ పనులకూ బిల్లులు రావడం లేదు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయాయి. ఇంతవరకూ శాశ్వత మరమ్మతులు చేపట్టలేదు. కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. పనులు ఒక సంస్థకు అప్పగించినట్లు చెబుతున్నా ఇంకామొదలు కాలేదు. నీరంతా వృథాగా పోయింది. కనీసం రెండు టిఎంసీల నీరు సముద్రం పాలైంది. ఏడాది నుంచి నిధుల్లేకనే గుండ్లకమ్మ మరమ్మతులు ముందుకు సాగలేదు. మిగతా ▶ 2లో

ధర్నాను అడ్డుకున్న పోలీసులు

- డివైఎఫ్ఐ నాయకులతో వాగ్వాదం
- మెగా డీఎస్సీ కావాల్సిందే..
- డైఫీ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న

ధర్నా చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-కనిగిరి

మెగా డీఎస్సీ ద్వారా 25 వేల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆర్డీవో కార్యాలయం ఎదుట డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ధర్నా చేయడానికి వీలు లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. మైక్ లాక్కున్నారు. దీంతో డివైఎఫ్ఐ నాయకులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం పోలీసులు మైక్ ఇవ్వడంతో ధర్నా కొనసాగింది. అనంతరం ఆర్డీవో జాన్ఇర్విన్‌కు వినతిపత్రం అందజేశారు. నిరుద్యోగుల సమస్యలను నివేదిక ద్వారా ప్రభుత్వం దష్టికి పంపిస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అదిగో డీఎస్సీ..ఇదిగో డీఎస్సీ అంటూ నిరుద్యోగులను నిరంతరం మోసం చేసిందన్నారు. జగనన్న ప్రభుత్వంలో రెండు వేల పాఠశాలలు మూసివేసిందని, ఇప్పటికే రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు తొమ్మిది వేలు ఉన్నాయని, ఇప్పుడు ప్రభుత్వం పోస్టులు ఖాళీలు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు, అధ్యక్షులు కెవి.పిచ్చయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి పీసీ.కేశవరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు డ్రాపౌట్ కావడం లేదా ప్రైవేటు స్కూళ్లలో జాయిన్ అవ్వడం జరుగుతుందన్నారు. దాదాపు రెండేళ్లలో ఆరు లక్షల మంది విద్యార్థులు ఇలా డ్రాపౌట్ అయ్యారని గుర్తు చేశారు. రాష్ట్రంలో దాదాపు 10 లక్షల మంది నిరుద్యోగులు డీఎస్సీ కోసం నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించాలని, దీక్షల అనంతరం ఆందోళన కార్యక్రమాలు ఉధతం చేస్తామని హెచ్చరించారు. డివైఎఫ్ఐ కనిగిరి కమిటీ కార్యదర్శి అధ్యక్షతన కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనం నుంచి నిరుద్యోగులు భారీగా నిరసన ర్యాలీ నిర్వహించారు. పామూరు బస్టాండు సెంటర్‌లో మానవహారం నిర్వహించగా ట్రాఫిక్ నిలిచిపోయింది. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు నారాయణ, శ్రీను, మహమ్మద్, డీఎస్సీ అభ్యర్థులు కళ్యాణ్, రవి, జాస్మిని తదితరులు పాల్గొన్నారు.

నాయకులతో పోలీసుల వాగ్వాదం

బాపట్లలో ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

▶ 8లో

ఆకస్మిక తనిఖీ అంటే ఇదీ.?

- రేషన్ పంపిణీ తీరును పరిశీలించిన జేసీ గోపాలకృష్ణ

రేషన్ పంపిణీని పరిశీలిస్తున్న జేసీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'ఆకస్మిక తనిఖీ' అనే మాటకు ఇటీవల విలువ లేకుండా పోయింది. ఎవరైనా ఉన్నతాధికారి తనిఖీకి వస్తున్నారంటే ముందుగానే సంబంధిత శాఖలకు, ఆఫీసులకు సమాచారం వెళుతోంది. దీంతో అక్కడికి ఆ ఉన్నతాధికారి వెళ్లినా కూడా అప్పటికే అక్కడి అధికారులు, సిబ్బంది జాగ్రత్త పడుతుండటంతో తనిఖీల వల్ల ఉపయోగం ఉండటం లేదు. జిల్లాకు కొత్తగా వచ్చిన జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ ఈ విధానానికి స్వస్తి పలికారు. సోమవారం నాడు సిబ్బంది ఎవరికీ సమాచారం ఇవ్వకుండా రేషన్ పంపిణీ చేసే వాహనాన్ని నేరుగా వెళ్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒంగోలు నగరంలోని ప్రకాశం కాలనీలో పంపిణీ చేస్తున్న మొబైల్ వాహనం నెంబర్ 81001ను తనిఖీ చేసి.. స్టాకు వివరాలు.. జారీ విధానం పరిశీలించారు. అక్కడ ఉన్న రేషన్ కార్డుదారులతో నేరుగా మాట్లాడారు. మొబైల్ వాహనదారు పంపిణీ విధానం ఎలా ఉంది, సక్రమంగా మొత్తం కోటా ఇస్తున్నారా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. రేషన్ పంపిణీ అత్యంత వేగవంతంగా మరియు పారదర్శకంగానూ పూర్తి చేయాలని మొబైల్ వాహనదారును ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు ఉంటాయని, ఏ విధమైన అక్రమాలు తన దష్టికి వచ్చినా తీవ్ర చర్యలు ఉంటాయని తెలియజేశారు.

ఈ పంట నమోదు తనిఖీ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు బి రమేష్‌బాబు సోమవారం మండలంలోని గంగవరం, మంగమూరు, పేర్నమిట్ట పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో ఈ పంట నమోదును తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో సర్వే నెంబర్లలో వేసిన పంటలను, గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ పంట నమోదులో రికార్డు చేసిన పంట నమోదు వివరాలను పోల్చి చూశారు. మండల వ్యవసాయ అధికారి పి పావని ఈ పంట నమోదు చేసిన అన్ని రికార్డులను రైతులతో ఈకేవైసీ సత్వరమే పూర్తి చేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. అదేవిధంగా గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రస్తుతం సాగులో ఉన్న పంటలలో చీడపీడలు గమనించి రైతులకు వెంటనే తగు సూచనలు ఇవ్వవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి సుబ్బారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ దుర్గాప్రసాద్, షేక్ అబ్జల్, సి హెచ్ జానకి, రైతులు పాల్గొన్నారు.

సూపర్ చెక్ చేస్తున్న సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్‌బాబు

బడ్జెట్‌లోనైనా నిధులు దక్కేనా.?

(మొదటిపేజీ తరువాయి)

ప్రాజెక్టులకు నిధులు లేవు. పోలిరెడ్డి ఎత్తిపోతల పథకం నిలిచిపోయింది. పాలేటిపల్లి రిజర్వాయర్ పనులూ ఆగిపోయాయి. మధ్యతరహా ప్రాజెక్టు నిర్వహణకూ నిధుల కేటాయింపులు కనిపించడం లేదు. మరమ్మతులు నోచుకోలేకపోతున్నాయి. చెరువుల్లో పూడికలు లేవు. సాగర్ కాలువలూ ఐదేళ్లుగా మరమ్మతులు లేక నామరూపాల్లేకుండా పోయాయి. ఇరిగేషన్‌శాఖ పరిధిలో ఏ పనులకూ నిధుల్లేవు. చేసిన పనులకు బిల్లులు లేవు. మిగతా శాఖల్లోనూ ఇదే తీరు. గ్రామీణ నీటిసరఫరా విభాగం పరిధిలో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేసిన కాంట్రాక్టర్లకు సుమారు రూ.150 కోట్లకుపైగానే బిల్లులు ఏళ్ల తరబడి పెండింగులోనే ఉన్నాయి. మంత్రిని నిలదీసినా ఫలితం లేదు. ఎవరికి చెప్పుకోవాలో తెలియక రోడ్డెక్కుతున్నారు. ఇందులో కొందరు పాలకపక్ష నేతలు కూడా బాధితులుగా ఉన్నారు. ఇంకా సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల భవనాలకు నిధుల్లేవు. బిల్లులు సుమారు రూ.200 కోట్లకు పైగానే పెండింగులో ఉన్నాయి. ఎక్కడా పూర్తికాలేదు. సగంలోనే వదిలేసినవే ఎక్కువగా ఉన్నాయి. కారణం చేసిన పనులకు బిల్లుల్లేవు. చాలా శాఖల్లో పనులే చేపట్టడం లేదు. పంచాయతీరాజ్ శాఖలో గ్రామీణ రహదారులకు తట్టమట్టి కూడా పోయడం లేదు. రోడ్లు, భవనాల శాఖలోనూ కోట్లలో బిల్లులు పెండింగులో ఉన్నాయి. జిల్లాలో రహదారులు అధ్వానంగా మారాయి. ప్రధాన రహదారులు కూడా గుంటలు పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులు దాదాపుగా లేవనే చెప్పాలి. ఇలా ఏశాఖలోనూ బిల్లులు సరిగా సకాలంలో రానందున ఆ పనులు చేయడానికి కూడా ఎవరూ ముందుకు రావడం లేదు. చేస్తే బిల్లులు ఇస్తారనే నమ్మకం లేకుండా పోయింది. బటన్ నొక్కుడు పథకాలకు తప్ప అభివృద్ధి పనులకు నిధులు ఎండమావిగా మారాయి. రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులపైనే అందరి దృష్టి ఉంది. బిల్లుల కోసం ఎదురుచూసే వారంతా ఆశగా ఉన్నారు.

టిడిపి నాయకులు వెంకట శేషయ్య మృతి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు దగ్గుపాటి వెంకట శేషయ్య(73) సోమవారం తన నివాసం వద్ద మృతి చెందారు. ఆయన మృతి చెందిన విషయం తెలియడంతో పలువురు రాజకీయ పార్టీల నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులర్పించినవారిలో మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిఎన్ విజయ్‌కుమార్, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు(బాబు), టిడిపి నాయకులు సిరిపురం రుద్రయ్య, వివరం గోవిందయ్య, కరిచేటి శ్రీనివాసరావు, ఈదర విష్ణు, ఆముదాల శ్రీను, సిపిఎం జిల్లా నాయకులు షేక్ మాబు, మండల కార్యదర్శి బంకా సుబ్బారావు, గ్రామ నాయకులు అన్నె వెంకట సుబ్బారావు, ఆముదాల కోటేశ్వరరావు, యరామకృష్ణ తదితరులు ఉన్నారు.

స్పందనకు తొమ్మిది అర్జీలు: ఆర్‌డిఒ

ప్రజాశక్తి-రేపల్లె: ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమాన్ని రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ హేలా షారోన్ అన్నారు. రేపల్లెలో ఆర్డీవో కార్యాలయంలో స్పందనతో ప్రజా సమస్యలను పరిష్కరించే గ్రీవెన్స్ నిర్వహణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కొత్తగా 9 అర్జీలు వచ్చాయని, వీటిని పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులకు పంపినట్లు ఆర్డీవో తెలిపారు. స్పందనలో వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అధికారులు తక్షణమే స్పందించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో హేలా షారోన్ అధికారులను ఆదేశించారు. అనంతరం డివిజన్ పరిధిలోని వివిధ విభాగాల అధికారులతో సమావేశాన్ని నిర్వహించి, ప్రజల నుంచి ఫిర్యాదులు అందకుండానే వారి సమస్యలను పరిష్కరించాలని, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

గొట్టిపాటికి సంఘీభావం తెలుపుతున్న వైసిపి శ్రేణులు

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి-సంతమాగులూరు: టిడిపిలో చేరిన ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని అడ్డరోడ్డు రవికుమార్ అతిథిగృహంలో, బల్లికురవ మండలం కొప్పెరపాడు గ్రామానికి చెందిన వైసిపి శ్రేణులు ఎర్రా కోటేశ్వరరావు (ముసలయ్య) ఆధ్వర్యంలో ఎంపిటిసి జీవరత్నం, బొంతా మరియాబాబు, బొంతా రామయ్య, బొంతా చిన్న, బొంతా యశ్రయ్య తదితరులు రవికుమార్‌ను కలిసి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి రవికుమార్ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబన సంకల్పంతో చంద్రబాబు డ్వాక్రా సంఘాలకు శ్రీకారం చుడితే, జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశాడన్నారు. సంక్షేమ పథకాలను అక్కాచెల్లెమ్మల ఓట్లకు వాడుకొని, అవసరం తీరాక కోతలు కోశాడన్నారు. పింఛన్ల చెల్లింపు, ఇండ్ల పట్టాలు, ఇంటి నిర్మాణం, ఆసరా, అమ్మ ఒడితో సహ అన్నింటిలోనూ మహిళలను మోసం చేశాడన్నారు. అబద్ధాలు, అసత్యాలతో అడుగడుగునా మహిళల్ని మోసగిస్తున్న జగన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీకే రుణాలు ఇస్తానన్న హామీని కూడా జగన్ రెడ్డి విస్మరించాడన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సున్నా వడ్డీతో సరిపెట్టి, ఏపీ ప్రభుత్వం నుంచి పైసా కూడా సాయం అందించకుండా సున్నా వడ్డీ రుణాల హామీకి మంగళం పాడారన్నారు. జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్లలో పెంచిన పింఛన్ లబ్ధిదారుల సంఖ్య కేవలం రూ.7 లక్షలు అయితే, చంద్రబాబు ఐదేళ్లలో 22 లక్షల మందికి అదనంగా పింఛన్లు ఇచ్చినట్లు తెలిపారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులతో పాటు చర్మకారులు, డప్పు కళాకారులు, ఒంటరి మహిళలు, హిజ్రాలకు కూడా చంద్రబాబు పింఛన్లు అందించి దన్నుగా నిలిచారన్నారు.

కార్యాలయం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు

జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

నియోజక కేంద్రమైన సంతనూతలపాడులో జనసేన పార్టీ కార్యాలయం సోమవారం ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు (బాబు) ప్రారంభించారు. ముందుగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు ముద్రగడ ఫణీంద్ర దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరి బాబు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని, పార్టీ శ్రేణులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మద్దిపాడు మండల అధ్యక్షులు నున్నా బాల సుబ్రహ్మణ్యం, చీమకుర్తి మండల అధ్యక్షులు శివప్రసాద్, పార్టీ యువ నాయకులు గడ్డం ఏడుకొండలు, పోతంశెట్టి శివ, రంగయ్య, పెంట్యాల కోటేశ్వరరావు, వట్టెం సురేష్, షేక్ ఖాజావలి, సైదావలి, బ్రహ్మయ్య, గని, దమ్ము సురేష్, తిరుమలశెట్టి చిరంజీవి, సత్యనారాయణ, డి నాగరాజు, కందుకూరి వాసు, పేర్నమిట్ట శ్రీనివాస్, మోహన్, చిరంజీవి, రాము, మేకల పూర్ణ, అవినాష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్ : Opp.చుండూరు పెట్రోల్ బంక్, అద్దంకి బస్టాండ్, ఒంగోలు.
- బంగ్లారోడ్డు, భాష్యం స్కూల్ దగ్గర, అద్దంకి-523201
- #6/97&98, వార్డు నెం.6, ఎన్టీఆర్ విగ్రహం, నాయుడు వీధి, దోర్నాల బస్టాప్ వద్ద, మార్కాపురం. ఫోన్ : 9492934845

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 24-02-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1350.00 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్

కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్

H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.

Cell : 80088 12798

C.P.C ఆర్డర్ 21 రూల్ 66, 64 నోటీసు

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో.

E. P. 24/2022
F.D.I.A. 177/2021
in
O.S. 29/2016

Between:-

పదవల రాజేంద్ర ప్రసాద్ ..డి.హెచ్.ఆర్/ పిటీషనర్

V/s

కత్తి అశోక్ కుమార్ ......జె.డి.ఆర్/ రెస్పోండెంట్

పై కోర్టు నందు డి.హెచ్.ఆర్/ పిటిషనరు పిటిషన్ పరిహారం నిమిత్తం, మీ పై డిక్రీ అమలు పిటిషన్ దాఖలు చేయగా, సదరు పిటిషన్ నందు వేలం నోటీస్ జారీ చేసియున్నారు. మీ హాజరు నిమిత్తం వాయిదా ది.22-02-2024. కావున మీరు పై కోర్టు వారి యెదుట వాయిదా తేదీ.22-02-2024 న ఉదయం గం. 10.30ని.కు స్వయంగా కాని వకీలు ద్వారా కాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందుమూలంగా తెలియ చేయటమైనది.

వాయిదా తేదీ : 22-02-2024

చీరాల

ది : 29-01-2024

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పోతిని సురేంద్ర
పోతిని వెంకన్న చౌదరి
D.Hr తరపు అడ్వొకేట్లు.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఇ.పి నెం: 31/2023
ఇన్
ఓ.ఎస్.నెం:114/2017

ముక్కముళ్ల వెంకటరామిరెడ్డి
తండ్రి: హనుమారెడ్డి, వయసు: 35 సం॥
నివాసం: బోడపాడు గ్రామం మరియు పోస్టు మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా
.... డి.హెచ్.ఆర్.

మరియు

1) చెన్నంశెట్టి నాసరయ్య
తండ్రి: వెంకటరామయ్య, వయసు: 57 సం॥
నివాసం: డోర్ నెం: 8-10-ఎ, తూర్పువీధి మార్కాపురం టౌన్, ప్రకాశం జిల్లా.
2) చెన్నంశెట్టి నాసరయ్య
తండ్రి: నాసరయ్య, వయసు: 35 సం॥
నివాసం: 11-4-ఎ, తూర్పువీధి మార్కాపురం టౌన్, ప్రకాశం జిల్లా.
3) చెన్నంశెట్టి నాసరయ్య
తండ్రి: నాసరయ్య, వయసు: 27 సం॥
నివాసం: డోర్ నెం: 8-10-ఎ, తూర్పువీధి మార్కాపురం టౌన్, ప్రకాశం జిల్లా .... జె.డి.ఆర్స్

పై నెంబరు ఇ.పి నందు డి.హెచ్.ఆర్ పై తెలిపిన జె.డి.ఆర్స్ అయిన మీ పైన ఇ.పి. షెడ్యూల్ వేలం వేయు నిమిత్తం ఇ.పి.ని దాఖలు చేసి యున్నారు. ఈ ఇ.పి. నందు కోర్టు వారి ద్వారా మీకు ఆర్డర్ 21 రూల్ 66 ప్రకారం నోటీసులు పంపినను తీసుకోనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున ఘనమైన కోర్టు వారు జె.డి.ఆర్స్ అయిన మీకు ఆర్డర్ 21 రూల్ 66 ప్రకారం నోటీసులు జారీ నిమిత్తం 21-02-2024న వాయిదా వేసి ఉన్నారు. కావున ఆ రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 21-02-2024

మధిరె శ్రీరామిరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9440183063.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.పి.నెం.18/2019

బంకా ఆంజనేయులు .... పిటీషనర్

వర్సెస్

పగడాల నాగమణి అలియాస్ నాగమ్మ మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు

టు

రెస్పాండెంటు నెం : 1

పగడాల నాగమణి అలియాస్ నాగమ్మ,
భర్త చంద్రయ్య, ఆర్/ఓ. బంగారమ్మ బావి దగ్గర, పొట్టి శ్రీరాములు వీధి, దరిశి గ్రామం అండ్ మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల పిటీషనర్లో కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్టు ద్వారా మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. అందు వలన శ్రీ కోర్టు వారు పై పిటీషన్‌లో మీ యొక్క నోటీసులు నిమిత్తం తేదీ : 09-02-2024 వాయిదా వేసినారు. సదరు తేదిన మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా కానీ పై కోర్టులో ఉదయం గం॥10-30 ని॥లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు పై కేసు విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైంది.

వాయిదా తేదీ : 09-02-2024

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
గద్ది శ్రీనివాసులు
పిటీషనర్ తరపు న్యాయవాది
దరిశి, ప్రకాశం జిల్లా

శ్రీ త్రివిక్రమ మరియు అగస్త్యేశ్వరస్వామి వారి దేవస్థానము

చెరుకూరు (గ్రా),పర్చూరు (మం), బాపట్ల జిల్లా

ఇ- ప్రొక్యూర్ మెంట్ టెండరు ప్రకటన

చెరుకూరు (గ్రా), పర్చూరు (మం), బాపట్ల జిల్లా శ్రీ త్రివిక్రమ మరియు అగస్త్యేశ్వరస్వామి వారి దేవస్థానముల అభివృద్ధి పనుల కొరకు టెండర్లు ప్రకటన చేయడమైనది. మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.in లో చూడవచ్చు.

సం/- కార్యనిర్వహణాధికారి
శ్రీ త్రివిక్రమ మరియు అగస్త్యే శ్వరస్వామి వారి దేవస్థానము
చెరుకూరు(గ్రామం), పర్చూరు(మం) బాపట్ల జిల్లా.

వరుస చోరీలతో ప్రజల బెంబేలు

ప్రజాశక్తి-మార్కాపురం

వరస చోరీలతో మార్కాపురం పట్టణ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్‌గా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. గతంలో ఎన్నడూ జరగనంతగా ఏకకాలంలో ఐదు గృహాల్లో ఒకేరోజు చోరీలు జరిగాయి. 24 గంటలు గడవక ముందే మరో ప్రాంతంలో చోరీ జరిగింది. ఓ ఇంటి ముందు ఉంచిన బైకు కూడా చోరీకి గురైంది. వరుస చోరీలు పోలీసులకు సవాల్‌గా మారాయి.

మార్కాపురం పట్టణంలోని కంభం రోడ్డులోనున్న శివాజీనగర్‌లో 6వ లైన్, 5వ లైన్, 2వ లైన్‌లలో ఐదు గృహాల్లో చోరీలు జరిగిన విషయం మరువక ముందే జవహర్‌నగర్‌లోని ఓ ఇంటిలో సోమవారం తెల్లవారు జామున మరో చోరీ జరిగింది. అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయుడు మద్దిగం వెంకటరామిరెడ్డి తన ఇంటి ముందు లాక్ చేసి ఉంచిన బైకును దొంగలు అపహరించారు. శివారు ప్రాంతాల్లోని ప్రజలు కంటి మీద కునుకు లేకుండా జాగారం చేయాల్సి వస్తోంది. దొంగలు మారణాయుధాలతో సంచరిస్తున్నట్లు తెలిసింది. రాత్రివేళ చలిగా ఉండటంతో అందరూ ఇంటిలోపల నిద్రిస్తున్నారు. అర్ధరాత్రి దాటిన సమయంలో జనం సంచరించక పోవడంతో దొంగలకు మరింత స్వేచ్ఛగా ఉంది. పోలీసులు గస్తీ తిరిగే సమయంలో పోలీస్ సైరన్‌తో రావడంతో దొంగలు ముందే పసిగట్టి దాక్కుంటున్నట్లు సమాచారం. పోలీస్ వాహనం వెళ్లిన తరువాత వారి పనిలో వారు ఉంటున్నట్లు తెలిసింది. పోలీసులు మరింత గస్తీ పెంచాలని, చోరీకి గురైన విలువైన వస్తువులు, నగదును రికవరీ చేసి బాధితులకు అండగా నిలవాలని ప్రజలు కోరుతున్నారు.

ఘటనా స్థలంలో వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్ టీం

మంత్రిని ఎస్‌సి సన్మానిస్తున్న నాయకులు

మంత్రి నాగార్జునకు సన్మానం

ప్రజాశక్తి-మద్దిపాడు

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, వైసిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఇన్‌ఛార్జి మేరుగ నాగార్జునను ఆయన క్యాంపు కార్యాలయంలో వైసిపి నాయకుడు దుడ్డు వినోద్‌కుమార్ అధ్వర్యంలో ఎస్‌సి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, జెడ్‌పిటిసి తేళ్ల పుల్లారావు, కొలచనకోట సర్పంచి దొక్కా మరియమ్మ సిద్ధయ్య, మాజీ ఎంపిటిసి అనపర్తి చిరంజీవి, బోడిపోగు యాకోబు, కావూరి ఏసోబు, దాసరి రాజు, కూచిపూడి యోహను, కొక్కిలగడ్డ ప్రతాప్, కొక్కిలగడ్డ రవికుమార్, కందుల వెంకటేష్, తేళ్ల ఏసురత్నం, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ బత్తులను సన్మానిస్తున్న ప్రభావతి

డాక్టర్ బత్తులకు సన్మానం

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైసిపి మహిళా విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాపూరి ప్రభావతి నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన వైసిపి వైద్యవిభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, ఎపిఎస్‌ఆర్‌టిసి నెల్లూరు జోనల్ చైర్మన్ బత్తుల సుప్రజారెడ్డిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ వైసిపి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని తెలిపారు. అందరినీ కలుపుకొని పోతూ ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శీలం రాము, చుక్క కిరణ్ కుమార్, యనమల మాధవి, చొప్పర వెంకన్న, పాలూరు శ్రీనివాస్‌రెడ్డి, కోకిలిగడ్డ హనుమంతరావు, సుదర్శి వెంకటరావు, షేక్.సుల్తాన్, చిమటా బాలాజీ, ఉజ్వల్, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి : కమిషనర్

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా డానియల్ జోసెఫ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న డివిఎస్. నారాయణరావు దాచేపల్లి కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో డానియల్ జోసెఫ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డానియల్ జోసెఫ్‌ను మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, కౌన్సిల్ సభ్యులు, వైసిపి నాయకులు మున్సిపల్ మేనేజర్ ప్రసాద్, ఎఇ కోటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, టిపిఒ వివేకానంద, సిబ్బంది పూర్ణిమ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కౌన్సిల్ సభ్యులు, ప్రజలు సహకారం తమవంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు తమ్మినేని సుజాత రెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, దేవకి రాజీవ్, వైసిపి నాయకులు సిరుప గోవర్ధన్ రెడ్డి, సాయిరాం రెడ్డి, దాసరి మురళి, రామనబోయిన శ్రీనివాసులు, కో ఆప్షన్ సభ్యులు లింకన్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్

బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయం : బాలాజీ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే టిడిపి ధ్యేయమని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ తెలిపారు. మండల పరిధిలోని వాగుమడుగు గ్రామంలో జయహో బీసీ సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ బీసీ, ఎస్సీలకు టిడిపి ప్రభుత్వం హయాంలోనే ఎంతో మేలు జరిగినట్లు తెలిపారు. చేతివత్తుల వారికి ఆదరణ పథకం కింద పనిముట్లను ఉచితంగా అందించినట్లు తెలిపారు. రుణాలు కూడా అందజేసినట్లు గుర్తు చేశారు. బీసీలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యకర్తలు ఐక్యంగా ఉండి టిడిపిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయకుండా నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండానే పూర్తయినట్లు ప్రకటించుకోవడం సిగ్గుచేటు అన్నారు. నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత్వ ధనాన్ని లూటీ చేశారని తెలిపారు. టిడిపిని గెలిపిస్తేనే బడుగు బలహీన వర్గాలకు మనుగడ ఉంటుందన్నారు. తొలుత కొనకనమిట్ల బస్టాండ్ వద్ద బైక్ ర్యాలీని నూకసాని బాలాజీ ప్రారంభించారు. ఈ ర్యాలీ ఏదురాళ్లపాడు, అంబాపురం, రేగడిపల్లి మీదుగా వాగుమడుగుకు చేరింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మూరబోయిన బాబూరావు, మాజీ కన్వీనర్లు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహారావు, పొదిలి ఎఎంసి మాజీ చైర్మన్ రామలింగయ్య ,గొట్లగట్టు సర్పంచి పెరికె సుఖదేవ్, బీసీ నాయకుడరోశయ్య, నాయకులు కాటమరాజు. కాశిరెడ్డి , బాషాపతి నాయుడు ,తిరుపతయ్య, రమణారెడ్డి, భీమాంజనేయరెడ్డి, బాలకష్ణ, దేవిద్, వెంకయ్య, రమణయ్య ,కోటిలింగం, రమణయ్య ,బాలకోటయ్య, శివయ్య, నాగేశ్వరావు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలి : టిడిపి

ప్రజాశక్తి-మద్దిపాడు

టిడిపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికులా కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు తెలిపారు. మండల పరిధిలోని రాచవారిపాలెంలో మన ఊరు మన తెలుగుదేశం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయంత్ బాబు మాట్లాడుతూ టిడిపి హయాంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలన్నారు. విద్యుత్ ఛార్జీలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారని మండిపడ్డారు. అనంతరం గ్రామంలోని ప్రధాన సమస్యల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు అడ్డాల ఫణి, క్లస్టర్ ఇన్‌ఛార్జి దేవభక్తుని ప్రసాదరావు, యూనిట్ ఇన్‌ఛార్జి రావి ఉమామహేశ్వరరావు, మండవ గోపి చంద్, చింతల శ్రీనివాసరావు, బూత్ ఇన్‌ఛార్జులు స్వయంపు శ్రీనివాసరావు, రావి శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు,. టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బంగారు ఆభరణాలు చోరీ

ప్రజాశక్తి -కనిగిరి

గుర్తుతెలియని వ్యక్తులు ఓ ఇంట్లోకి ప్రవేశించి బీరువా తాళాలు పగులగొట్టి 25 తులాల బంగారు ఆభరణాలు, రూ. 54 వేల నగదును అపహరించారు. ఈ ఘటన కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరులో నివాసముంటున్న రమణ భాస్కర్ రెడ్డి ఇంట్లో ఆదివారం చోటు చేసుకుంది. ఈ మేరకు రమణ భాస్కర్ రెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కనిగిరి ఎస్ఐ త్యాగరాజు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేటగాళ్లు అరెస్టు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో సంచరించే అడవి పందులను పట్టుకొని విక్రయించేందుకు ఆటోలో తరలిస్తున్న వేటగాళ్లను ఫారెస్ట్ అధికారులు పక్కా సమాచారంతో వల పన్ని సోమవారం పట్టుకున్నారు. పట్టణానికి మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న శేషాద్రి మిల్క్ చిల్లింగ్ సెంటర్ సమీపంలో ఫారెస్ట్ అధికారులు నలుగురు వేటగాళ్లను, ఆటోను, అడవి పందులను స్వాధీనం చేసుకొని ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు. ఫారెస్ట్ రేంజర్ నీలకంఠేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

రాగితీగ చోరీ

ప్రజాశక్తి-పంగులూరు

గుర్తుతెలియని వ్యవసాయ బోరుబావుల విద్యుత్ మోటార్లను పగులగొట్టి అందులోని రాగి తీగను చోరీ చేశారు. ఈ ఘటన మండల పరిధిలోని కొండమంజులూరు ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. సుమారు 30 మోటార్లను పగలగొట్టి అందులోని రాగి తీసుకెళ్లారు. నీరు పెట్టుకొనేందుకు సోమవారం ఉదయం పొలాల వద్దకు వెళ్లిన రైతులకు పగిలిపోయిన విద్యుత్ మోటార్లు కనిపించాయి. దీంతో రైతులు ఆందోళన చెందారు. రైతులు విద్యుత్ మోటార్ల కింద మొక్కజొన్న, మాగాణి, వివిధ రకాల కూరగాయల పంటలను సాగు చేశారు. దొంగలు ఒక్కసారిగా 30 మోటార్లు పగలగొట్టి, అందులోని విద్యుత్ వైర్‌ను తీసుకెళ్లటంతో రైతులకు ఆందోళనకు గురవుతున్నాయి. ఈ ఘటనపై రేణింగవరం పోలీస్ స్టేషన్‌లో రైతులు ఫిర్యాదు చేశారు.

సెల్ఫీతో ప్రతిభను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సెల్ఫీతో విద్యార్థులు బాగా చదివేలా ప్రోత్సహించాలని ఎంఇఒ ఆంజనేయులు తెలిపారు. గురిజేపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి సోమవారం సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు తక్కువగా ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి హాజరు శాతం పెంచాలన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. అనంతరం రిజిస్టర్లు పరిశీలించారు. . ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 మల్లు నాయక్, ప్రధానోపాధ్యాయుడు జాకబ్, ఉపాధ్యాయులు లలిత, సునీత, మహేశ్వరి, గురవమ్మ, శ్రీకాంత్, సిఆర్‌పిలు కోటేశ్వరరావు, శ్రీనివాసులు, దుర్గారావు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - వెలిగండ్ల : వైసిపికి చెందిన సీనియర్ నాయకుడు, వైసిపి మాజీ కన్వీనర్, వెలిగండ్ల ఎంపిటిసి చిలకల వెంకటేశ్వర్‌రెడ్డి సోమవారం టిడిపిలోకి చేరారు. గోకులం పంచాయతీ పరిధిలోని జిల్లెలపాడు గ్రామంలో టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వెంకటేశ్వరరెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన సతీమణి గోకులం గ్రామ సర్పంచి చిలకల సుబ్బరత్నమ్మ, మరో 100 కుటుంబాల వారు టిడిపిలో చేరారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామల కాశిరెడ్డి, దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కేవలం ఇంద్రభూపాల్ రెడ్డి, చిలకల వెంకట కష్టారెడ్డి, కర్నాటి భాస్కర్ రెడ్డి, గోన ప్రతాప్, గవదగట్ల హరికష్ణ,మొటాటి వెంకట సుబ్బారెడ్డి, కారంపూడి వెంకటేశ్వర్లు, వెన్నా జగన్మోహన్ రెడ్డి,కేసరి రమణారెడ్డి, కాశయ్య, నరాజగోపాల్, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఓపిఎస్ అమలుచేసే వారికే మద్దతు: యుటిఎఫ్

ప్రజాశక్తి-చీరాల

ఓపిఎస్ అమలు చేసే నాయకులకే తమ మద్దతు ఉంటుందని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు జరుపుతామని స్వయానా హామీ ఇచ్చి దాని స్థానంలో నష్టదాయకమైన జీపిఎస్ విధానాన్ని తీసుకురావడం దారుణమని విమర్శించారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏ రాజకీయ పార్టీ అయితే పాత పెన్షన్ విధానం అమలు మానిఫెస్టోలో పెడతారో, అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి సంతకం ఓపిఎస్ ఫైల్‌పై చేస్తారో ఆ పార్టీకి ఉద్యోగ, ఉపాధ్యాయుల మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. దీనిలో భాగంగా ఈ రోజు ఓట్ ఫర్ ఓపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్నామని తెలియజేశారు. సహాధ్యక్షులు బండి బిక్షాలుబాబు మాట్లాడుతూ రాష్ట్ర సంఘం ప్రకటించిన కార్యాచరణలో భాగంగా పోస్ట్‌కార్డు క్యాంపెయిన్, దిగువ స్థాయి రాజకీయ నాయకుల నుంచి మద్దతు కూడగడతామని తెలియజేశారు. సీనియర్ నాయకులు కొమ్మూరి వీరాంజనేయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సురేష్, జానీ, కుర్రా శ్రీను, మాసెట్టి శ్రీను, వెలుగొండారెడ్డి, సుబ్బారెడ్డి, మాల్యాద్రి, సూరిబాబు, గాంధీ, కిష్టాఫర్, బంగారుతల్లి, విజయవర్ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికను ప్రదర్శిస్తున్న యుటిఎఫ్ నాయకులు

మార్టూరు రూరల్ సిఐగా సీతారామయ్య

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

సిఐ సిహెచ్ సీతారామయ్య

మార్టూరు రూరల్ సిఐగా సిహెచ్ సీతారామయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల విధులలో భాగంగా జరిగిన బదిలీలలో చిలకలూరిపేట పట్టణ సిఐగా విధులు నిర్వహిస్తున్న సీతారామయ్య మార్టూరు రూరల్ సర్కిల్‌కు బదిలీపై వచ్చారు. ఇక్కడ సిఐగా పనిచేసిన పి అక్కేశ్వరరావు ఇటీవల ప్రధానమంత్రి బందోబస్తుకు తిరుపతి వెళ్లి తిరుగు ప్రయాణంలో నాయుడుపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మార్టూరు పోలీస్ స్టేషన్‌ను అప్ గ్రేడ్ చేసిన పోలీస్ ఉన్నతాధికారులు ఇద్దరు సిఐలను కేటాయించారు. అర్బన్ సిఐగా రాజశేఖరరెడ్డి, రూరల్ సిఐగా సీతారామయ్యను నియమించడంతో ఇరువురు బాధ్యతలు స్వీకరించారు.

తహశీల్దారు పుల్లారావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

కొల్లూరు తహశీల్దారుగా పుల్లారావు

ప్రజాశక్తి-కొల్లూరు

కొల్లూరు మండల తహశీల్దారుగా ఉయ్యాల పుల్లారావు సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రకాశం జిల్లా హెచ్‌ఎం పాడు నుంచి కొల్లూరు మండలానికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఏ శ్రీనివాసరావు బాపట్లకు బదిలీపై వెళ్లారు. నూతన తహశీల్దారుగా ఉద్యోగ బాధ్యతలు తీసుకున్న పుల్లారావును ఇన్‌ఛార్జి డిప్యూటీ తహశీల్దారు శివ త్రివేణి, మండల ఆఫీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

మార్టూరు తహశీల్దారుగా సంధ్యశ్రీ

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

మార్టూరు తహసీల్దారుగా కోటంరాజు సంధ్యశ్రీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పర్చూరు తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న సంధ్యశ్రీ ఎన్నికల బదిలీలలో భాగంగా మార్టూరు తహశీల్దారుగా వచ్చారు. ఇప్పటివరకు మార్టూరు అటాచ్ తహశీల్దారుగా పనిచేసిన కె సుజాత బాపట్ల కలెక్టరేట్ నుంచి ప్రకాశం జిల్లా దొనకొండకు బదిలీ అయ్యారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన తహశీల్దారు సంధ్యశ్రీ తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్‌లు అంది శివ శ్రీను, కోదండరాం, ఆర్ఐ రహమాన్‌బాషా, సిబ్బంది శర్వాణి, వీఆర్వోలు నూతన తహశీల్దారును అభినందించారు.

రేపల్లె తహశీల్దారుగా రవీంద్రబాబు

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె నూతన తహశీల్దారు చొప్పు రవీంద్రబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన మల్లికార్జునరావు బదిలీ పై వెళ్లడంతో ఆ స్థానంలో రవీంద్రబాబు బాధ్యతలు తీసుకున్నారు. రెవెన్యూ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ రేపల్లె మండల సిబ్బందితో సమన్వయం చేసుకొని పనిచేస్తానని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దారుకు రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-రేపల్లె: రేపల్లె మండలం షామియానా సప్లయర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సోమవారం ఎన్నికయింది. తాలూకా వెనుక శివాలయంలో జరిగిన ఈ సమావేశంలో అధ్యక్షులుగా కొలుసు సుబ్బయ్య, ఉపాధ్యక్షులుగా జి లక్ష్మణరావు, కార్యదర్శిగా ఆలమూరు విక్రమ్, జాయింట్ సెక్రెటరీగా షేక్ రఫీ, ట్రెజరర్‌గా షేక్ నాయబ్ రసూల్ ఎన్నికయ్యారు.

ముట్టడికి వెళ్లకుండా పోలీసుల నిర్బంధం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

పోలీస్ నిర్బంధంలో తనుగుంట్ల సాయిబాబా

టిడిపి ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ చాంబర్స్, పంచాయతీ సర్పంచుల సంఘం చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపు నివ్వడంతో సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూరుగుంట్ల సాయిబాబాను ఆయన నివాసంలో పోలీసులు నోటీసులు జారీ చేసి నిర్బంధించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లగా వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి నాటి నుంచి గ్రామ పంచాయతీలకు ఎలాంటి నిధులు మంజూరు చేయకుండా పంచాయతీలను భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. సంక్షేమ పథకాలు అమలు చేశామని, గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గ్రామాలను విస్మరించి వాటికి విడుదలయ్యే నిధులను కూడా ఇతర పథకాలకు వినియోగించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల ద్వారా ఎన్ని నిర్బంధాలు విధించినా కార్యక్రమం జరిగి తీరుతుందని ఆయన హెచ్చరించారు.

కరదీపిక పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నక్కా ఆనందబాబు తదితరులు

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: ఆనందబాబు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర మాజీమంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు సూచించారు. భట్టిప్రోలు కన్యకా పరమేశ్వరి దేవస్థాన కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అనేక ముఖ్యమైన హామీలు ఏ ఒక్కటి నెరవేరలేదు అన్నారు. వైసిపి పాలన రాష్ట్రం అధోగతిపాలు అయిందని, రాష్ట్ర ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అలాగే భట్టిప్రోలు గ్రామాభివృద్ధి-నగ్న సత్యాలు అనే కరదీపిక పుస్తకాన్ని ఆనందబాబు ఆవిష్కరించారు. ఈ కరదీపికలో గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుత పాలనలో జరిగిన అవినీతి అక్రమాలు రూపొందించారు. ఈ కరదీపికను గ్రామం మొత్తం పంపిణీ చేసి గత ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించే విధంగా కృషి చేయనున్నట్లు సాయిబాబా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ వాకా శేషుబాబు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు, టిడిపి మండల మాజీ కన్వీనర్ వై కరుణ శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ ఎడ్ల జయశీలరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కనపర్తి సుందర్రావు, బీసీ సెల్ నియోజకవర్గ నాయకులు బట్టు మల్లికార్జునరావు, నాయకులు కంభం సుధీర్, సిరాజుద్దీన్, జంగం శాంసన్ తదితరులు ఉన్నారు.

చేనేత కార్మికులకు మజూరీ పెంచాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

చేనేత సమీక్ష సమావేశంలో కార్మిక నాయకులు

చేనేత కార్మికుల నేత పనితో దుర్భర జీవితాన్ని గడపాల్సిన దుస్థితి నెలకొందని, నేత నేచర్‌బట్టపై మంజూరిని పెంపుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం భట్టిప్రోలు చేనేత సహకార సంఘం మగ్గం షెడ్ల వద్ద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం బాపట్ల జిల్లా నాయకులు సత్యనారాయణ, దీపాల సత్యనారాయణ మాట్లాడుతూ గత ఏడాది కాలంగా చేనేత సహకార సంఘాల్లో నేత నేసే కార్మికులకు మజూరీలు పెంచకపోవడంతో ఆర్థికలేమితో జీవించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సహకార సంఘాల కార్మికులకు మజూరీలు పెంచాలని, లేని పక్షంలో కార్మికులందరినీ ఐక్యపరిచి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు బట్టు నాగమల్లేశ్వరరావు, ఆకురాతి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్ చేయూత

ప్రజాశక్తి-రేపల్లె



అగ్ని ప్రమాద బాధితులకు సాయమందిస్తున్న దృశ్యం

రేపల్లె పట్టణ పరిధిలో 13వ వార్డులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచి ద్వారా వంట సామగ్రి మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా విపత్తుల నిర్వహణ కమిటీ కన్వీనర్ అడుసుమల్లి ప్రభాకర్ మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి నిరుపేద కుటుంబం నిరాశ్రయులు అవడం దురదృష్టకరమైన పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి అధికారుల ద్వారా సహాయం అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకుని వారిని ఆదుకోవాలని ఉద్దేశంతో రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో సహాయం చేశామన్నారు. సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు దాతలు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్టా సుబ్బారావు, యానాది మహానాడు రేపల్లె మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, సిఫార్దు స్వచ్ఛంద సేవా సంస్థ రేపల్లె, నగరం మండల కోఆర్డినేటర్లు పెట్ల జ్యోతి, కొమరగిరి నాగేశ్వరరావు స్థానికులు, నాయకులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న టిడిపి చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య

అరెస్టులు అప్రజాస్వామికం: ఎంఎం కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

తెలుగుదేశం పార్టీ నాయకుల అరెస్టులు అప్రజాస్వామికమని, రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రతిపక్ష పార్టీలపై రోజు రోజుకూ పోలీసుల వేధింపులు ఎక్కువ అవుతున్నాయని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య అన్నారు. టిడిపి నాయకుల అరెస్టులను వ్యతిరేకిస్తూ నిరసనగా స్థానిక గడియార స్తంభం సెంటర్లో ఆయన మీడియాతో మాట్లాడారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే తమ పార్టీ శాసనసభ్యులకు అండగా వెళ్లాలని భావించి అందుకు అనుగుణంగా పిలుపు ఇస్తే అర్ధరాత్రి సమయంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు ఇళ్లకు వెళ్లి నోటీసులు ఇవ్వడం పలువురు నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలించడం దారుణమని అన్నారు. తామేమైనా ఉగ్రవాదులమా లేక, తీవ్రవాదులమా అని విరుచుకుపడ్డారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని సీఎం జగన్ తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని, అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణాధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, కొండ్రు రత్నబాబు, నరాల తిరుపతి రాయుడు, డేటా నాగేశ్వరరావు, సుబ్బలక్ష్మి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి
పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. దర్శి నగర పంచాయతీ ఒకటో వార్డులో మన ఊరికి మన శివన్న కార్యక్రమం సోమవారం నిర్వహించారు. తొలుత అయ్యప్ప గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభిమానులు గజమాలతో స్వాగతం పలికారు. ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళలు హారతులు పట్టారు. అనంతరం ఇంటింటికీ తిరిగి సంక్షేమం గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి పెన్షన్లు, రేషన్ బియ్యం ఇంటి వద్దే అందిస్తున్నట్లు తెలిపారు. పథకాలకు సంబంధించిన నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరక్టర్ ఎస్ఎం. బాషా, వైస్ ఎంపిపి సోము దుర్గారెడ్డి, వార్డు కౌన్సిలర్ మోహన్‌బాబు, నాయకులు కర్నా భాస్కర్‌రెడ్డి, రమణారెడ్డి, గురవారెడ్డి, ఇత్తడి దేవదానం, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

బూచేపల్లికి హారతి ఇస్తున్న మహిళ

నూతన కమిటీ ఇదే

ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

ఈదర అన్నపూర్ణ

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్
ఐక్య పోరాటాలతో సమస్యలు పరిష్కారం అవుతాయని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గిద్దలూరు ప్రాజెక్ట్ జనరల్ బాడీ సమావేశం డి.స్వర్ణ అధ్యక్షతన స్థానిక హరిప్రియ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీలు 42 రోజుల పాటు ఐక్యంగా సమ్మె నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి అంగన్‌వాడీల డిమాండ్లను అంగీకరిస్తు జీవోలు జారీ చేసినట్లు తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం భవిష్యత్‌లో పోరాటాలు చేయాల్సి ఉంటుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను రద్దు చేసే పనిలో ఉందన్నారు. అందుకు వ్యతిరేకంగా ఈనెల 16న చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గిద్దలూరు ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలుగా డి. స్వర్ణకుమారి ,ఉపాధ్యక్షులురాలిగా విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా మున్నా , సహాయ కార్యదర్శిగా మహాలక్ష్మి , కోశాధికారిగా నాగలక్ష్మి, మరో 19 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.ఆవులయ్య, బి.నరసింహులు, డి.థామస్ , అంగన్‌వాడీ యూనియన్ నాయకులు దేవమ్మ, లక్ష్మీదేవి, కొండమ్మ ,పార్వతి ,సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి-వెలిగండ్ల
కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. టిడిపి మండల విస్తృతస్థాయి సమావేశం మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. కనిగిరి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్యామల కాశిరెడ్డి, దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గవదగట్ల హరికృష్ణ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు కర్నాటి భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి, తెలుగు రైతు అధ్యక్షుడు మీనిగా కాశయ్య, కారంపూడి వెంకటేశ్వర్లు, చిలకల కష్టారెడ్డి, వెంకట సుబ్బారావు,షేక్ మజహార్, మనోహార్, రాజగోపాల్, రాజశేఖర్ రెడ్డి, కేసరి రమణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి- కొత్తపట్నం
కొత్తపట్నం మండలం అల్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువు తున్న విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పూర్వ జడ్జి వి. నాగేశ్వరరావు సహ కారంతో యండమూరి వీరేంద్రనాథ్ రచించిన మొదటి ర్యాంకుకు 100 సూత్రాలు పుస్తకాలు, బిస్కెట్లు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు యండమూరి రచించిన మొదటి ర్యాంకుకు వంద సూత్రాలు పుస్తకాన్ని బాగా చదివి మంచి మార్కులు సాధించి తమ తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. చెడు స్నేహాలు, అలవాట్లకు బానిసలు కారాదని తెలిపారు. సెల్‌ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను అర్థం చేసుకొని మంచి మార్కులతో విజయం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రముఖ మెజీషియన్ బివి. రామన్ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ ఆలోచనతో ఉండాలని కోరుతూ మ్యాజిక్ రూపంలో విద్యార్థులను చైతన్య పరిచాడు సిఐటియు నాయకుడు పసుపులేటి నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె .చిన్న వెంకట సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేస్తున్న నాయకులు

మాట్లాడుతున్న డాక్టర్ గీతారాణి

తల్లిదండ్రుల కష్టాన్ని వృథా చేయరాదు

పిఎన్‌సిఎ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.గీతారాణి

ప్రజాశక్తి-శింగరాయకొండ
కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల కష్టాలను గ్రామీణ ప్రాంత విద్యార్థులు వధా చేయొద్దని పిఎన్‌సిఎ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.గీతారాణి తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల వీడ్కోలు సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతారాణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాలను గుర్తించుకొని చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కష్టపడి చదివిన ప్రతి విద్యార్థి మంచి ఉద్యోగాల్లో స్థిరపడి ఉన్నారన్నారు. పిఎన్‌సిఎ విద్యాసంస్థలు విద్యార్థుల చదువు విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని తెలిపారు. విద్యార్థుల కష్టపడి చదివితే తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.నాగేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్‌జిపాడు ఎంపిడిఒగా మహాలక్ష్మి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు
నాగులుప్పలపాడు ఎంపిడిఒగా మహాలక్ష్మి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె గుంటూరు జిల్లా రెంటచింతల ఎంపిడిఒగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడి వచ్చారు. గతంలో ఇక్కడ ఎంపిడిఒగా పనిచేసిన జయమణి గుంటూరు జిల్లా నకిరేకల్‌కు బదిలీపై వెళ్లారు.

ఎస్ఐగా బ్రహ్మ నాయుడు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు
నాగులుప్పలపాడు ఎస్ఐగా బ్రహ్మనాయుడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కొనకనమిట్ల ఎస్ఐగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా బ్రహ్మనాయుడు మాట్లా డుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూ గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలన్నారు.

పంచాయతీ కార్యదర్శిగా రామకోటయ్య

ప్రజాశక్తి-శింగరాయకొండ
శింగరాయకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఎట్టకేలకు జెవి. రామకోటయ్య నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్‌ఛార్జి కార్యదర్శి బాధ్యలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గుంటూరు జిల్లా లో పనిచేస్తున్న జెవి. రామకోటయ్యను ఇక్కడ కార్యదర్శిగా నియమిస్తూ డిపిఒ ఉత్తర్వులు జారీ చేశారు. రామకోటయ్య సోమవారం శింగరాయకొండ పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.

కొండపి తహశీల్దారుగా కిరణ్‌కుమార్

ప్రజాశక్తి-కొండపి
కొండపి తహశీల్దారుగా బి.కిరణ్‌కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ యన గుంటూరు జిల్లా వినుకొండ మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. తహశీల్దారుకు రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఎస్ఐగా ఫిరోజ్ ఫాతిమా

ప్రజాశక్తి-పుల్లలచెరువు
పుల్లలచెరువు ఎస్ఐగా ఫిరోజ్ ఫాతిమా బాధ్యతలు చేపట్టారు. ఒంగోలు దిశ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఆమె ఇక్కడి వచ్చారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు.

తహశీల్దారు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-త్రిపురాంతకం
త్రిపురాంతకం తహశీల్దార్ రామకృష్ణ శివ ప్రసాద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ తహశీల్దారు కిరణ్ బదిలీ వెళ్లారు. ఆయన స్థానంలో రామకృష్ణ శివ ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు.

తహశీల్దారు దాసుకు సన్మానం

ప్రజాశక్తి-పుల్లలచెరువు
పుల్లలచెరువు తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న కె. దాసు బదిలీ అయ్యారు. అందులో భాగంగా రెవెన్యూ కార్యాలయ సిబ్బంది దాస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌కొండ తహశీల్దారుగా రామయ్య

ప్రజాశక్తి-శింగరాయకొండ
శింగరాయకొండ తహశీల్దారుగా శంకల రామయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న తహశీల్దారు సిహెచ్.ఉష పల్నాడు జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దారు రామయ్యకు డిప్యూటీ తహశీల్దార్ తన్నీరు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

తహశీల్దారుగా సుధాకరరావు

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్
సిఎస్‌పురం తహశీల్దారుగా ఎంవికె. సుధాకరరావు బాధ్యతలు చేపట్టారు. ఈయన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సీతారాంపురం తహశీల్దారుగా పనిచేస్తున్న బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా తహశీల్దారును రెవెన్యూ సిబ్బంది, విఆర్ఒలు, విఆర్ఎలు కలిసి అభినందనలు తెలిపారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయం : తాటిపర్తి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మహిళల ఆర్థికాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక డాక్టర్ అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ ఆడిటోరియంలో వైసిపి ఆసరా నాల్గో విడత సంబరాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రశేఖర్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో డ్వాక్రా సంఘాల మహిళలకు రుణమాఫీ చేస్తామని చెప్పి పసుపు కుంకుమ పేరుతో పదివేలు ఇచ్చి అక్క చెల్లెమ్మలను చంద్రబాబు నిలువునా మోసం చేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో పొదుపు సంఘాల మహిళల కష్టాలు దగ్గరుండి చూసి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వారి రుణాలు పూర్తిగా మాఫీ చేస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి నాలుగు విడతల్లో పూర్తిగా రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్నారని కొనియాడారు. మహిళలకు అన్ని రంగాల్లో తోడ్పాటు అందించాలనే సంకల్పంతో విద్యా, ఉద్యోగ, రాజకీయ, నామినేటెడ్ పదవులలో మహిళ మణులకు యాభై శాతం వారి వాటా వారికి కేటాయించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. అనంతరం రూ. 2.86 కోట్ల వైఎస్ఆర్ ఆసరా చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంత కిరణ్ గౌడ్, జడ్‌పిటిసి చేదూరి విజయ భాస్కర్, త్రిపురాంతం జడ్‌పిటిసి మాకం జాన్‌పాల్, సర్పంచి రామావత్ అరుణబాయి, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, త్రిపురాంతం దేవస్థానం ఛైర్మన్ ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు, వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్ కొర్రపోలు జయరావు, వైఎస్ఆర్‌కెపి ఎసి లక్ష్మీరెడ్డి, ఎపిఎం అడ్వార్డ్, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

తాగునీటి సమస్య తీర్చాలని నిరసన

ప్రజాశక్తి-పెద్దారవీడు

తాగునీటి సమస్యల తీర్చాలని కోరుతూ ఎంపిడిఒ కార్యాలయం వద్ద టిడిపి నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదు కావడంతో బోరు బావులు అడుగంటి రోజు రోజుకు నీటి సమస్య తీవ్రమవుతున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని సుంకేసుల, గుండంచెర్ల, కలనూతల, పోతంపల్లి, రేగుమానిపల్లి, బోడిరెడ్డిపల్లి, మల్లవరం, కంభంపాడు, తంగిరాలపల్లి (ఎస్‌సిపాలెం) తమ్మడపల్లి, వైడి.పాడు, క్రర్రోల, గొబ్బూరు గ్రామాల ప్రజలు నీటి కోసం అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. బిల్లులు మంజూరు కాలేదని ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను నిలుపుదల చేసినట్లు తెలిపారు. గ్రామాల్లోని తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుమ్మా గంగరాజు, గొట్టం శ్రీనివాసరెడ్డి, దండా వెంకటేశ్వరరెడ్డి, జడ్డా రవికుమార్, గొట్టం రామనారాయణరెడ్డి, ఇండ్లా రామక్రిష్టారెడ్డి, పాలంకయ్య పాల్గొన్నారు.

పుల్లలచెరువు : గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ టిడిపి ఆధ్వర్యంలో ఎంపిడిఒ విలియంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పయ్యావుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో ఎంపిడిఒకు టిడిపి నాయకుల వినతి

యర్రగొండపాలెం : మండల పరిధిలోని పలు గ్రామాల్లో వేసవికి ముందే మంచినీటి సమస్య ఉత్పన్నమైందని టిడిపి నాయకులు ఎంపిడిఒ నాగేశ్వర ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎంపిడిఒకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీప్‌బోర్లు మొరాయించడం, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, వెంకటాద్రి పాలెం, కాశికుంట సర్పంచులు బోడా శ్రీశైలపతి నాయుడు, మంత్రూ నాయక్, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, పాలడుగు వెంకట కోటయ్య, మహిళా నాయకురాలు రమణమ్మ పాల్గొన్నారు.

టిడిపితోనే బీసీల అభివృద్ధి : కుర్రా

ప్రజాశక్తి-పొన్నలూరు

టిడిపితోనే బీసీల అభివృద్ధి సాధ్యమని టిడిపి బీసీసెల్ మండల అధ్యక్షుడు కుర్రా మాల్యాద్రి తెలిపారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాల్యాద్రి మాట్లాడారు. ఈ నెల 9న పొన్నలూరు గ్రామంలో నిర్వహిస్తున్న జయహో బీసీ సభను విజయవంతం చేయాలని కోరారు. టిడిపి ప్రభుత్వ హయాంలో బీసీలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. 2024లో టిడిపి ప్రభుత్వం ఏర్పడితే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకు రానున్నట్లు తెలిపారు. జయహో బీసీ సభకు ముఖ్యఅతిథిలుగా కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోల శ్రీ బాలవీరాంజనేయస్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ అధ్యక్షుడు మండవ ప్రసాద్, నాయకులు కర్జా కోటిరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మండవ మురళి, ఒంగోలు పార్లమెంట్ ఎస్‌టిసెల్ ప్రధాన కార్యదర్శి రావూరి కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు తోడ్పాటు నందించాలి : ఎపిఎం

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

పొదుపు గ్రూపు మహిళల వ్యాపార అభివృద్ధికి విఒఎలు తోడ్పాటునందించాలని ఎపిఎం విద్యాసాగర్ తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో విఒఎలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ, శ్రీనిధి రుణాలు తీసుకున్న మహిళలు సకాలంలో రుణాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రూపు మహిళల లావాదేవీలకు సంబంధించి ఎప్పటికప్పుడు తీర్మానాలు రాయాలన్నారు. రూ.40 వేల సబ్సిడీపై 24 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. అనంతరం ఉత్తమ సిసిగా అవార్డు అందుకున్న నారాయణమ్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిసిలు మస్తాన్ రెడ్డి, కాశయ్య, నారాయణమ్మ విఒఎలు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు స్పందన

ప్రజాశక్తి - గిద్దలూరు

గిద్దలూరు పట్టణంలోని శ్రీసాయి చైతన్య డిగ్రీ కళాశాలలో 9 హెచ్ఆర్ సొల్యూషన్స్, శ్రీసిటీ ఆధ్వర్యంలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. జాబ్ మేళాకు 120 మంది హాజరు కాగా అందులో 48 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు శ్రీ సాయి చైతన్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గోవవరం రంగస్వామి రెడ్డి తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు 9 హెచ్ఆర్ సొల్యూషన్స్ మేనేజర్ రాజ్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస రెడ్డి, సిబ్బంది అభినందనలు తెలిపారు.

తహశీల్దారుగా భవానీ శంకర్

ప్రజాశక్తి-మద్దిపాడు

మద్దిపాడు తహశీల్దార్ ఎం. భవానీ శంకర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది తహశీల్దారు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఇక్కడ తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న రజనీకుమారి పలనాడు జిల్లా దుర్గి మండలానికి బదిలీ అయ్యారు.

దర్శి సిఐ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-దర్శి

దర్శి సిఐగా షమీముల్లా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న సిఐ రామకోటయ్య బదిలీపై వెళ్లారు. మాచర్లలో పనిచేస్తున్న షమీముల్లా బదిలీపై ఇక్కడి వచ్చారు. ఈ సందర్భంగా సిఐను పలువురు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందలు తెలిపారు.

ఎస్ఐగా వెంకట సైదులు

ప్రజాశక్తి-పెద్దారవీడు

పెద్దారవీడు ఎస్ఐగా వెంకటసైదులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో మార్కాపురం గ్రామీణ, త్రిపురాంతకం, పొదిలి ఎస్ఐగా విధులు నిర్వహించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట సైదులు తెలిపారు.

వైపాలెం ఎస్ఐగా సుదర్శన్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం ఎస్ఐగా సుదర్శన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన రాజేష్ పొన్నలూరుకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో త్రిపురాంతకం ఎస్ఐగా పని చేస్తున్న సుదర్శన్ బదిలీపై యర్రగొండపాలెం వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐను పోలీసు సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

కెకెమిట్ల ఎస్ఐగా మాధవరావు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

కొనకనమిట్ల ఎస్ఐగా కె.మాధవరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కనిగిరిలో ఎస్ఐగా పని చేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన ఎస్ఐ బ్రహ్మనాయుడు నాగులుప్పలపాడు పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యాడు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పనులు, పంచాయితీ రాజ్ శాఖ, ఫారెస్ట్, గ్రామీణ నీటి పారుదల శాఖ, నాడు-నేడు పనులపై సోమవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. రూ. 24.43 కోట్లకు సంబంధించిన పనులపై ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ శీనారెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి ఝాన్సీరాణి, జిల్లా అదనపు విజిలెన్స్ అధికారి వెంకటస్వామి, ఎంపిడిఒ నాగేశ్వరప్రసాద్, ఎపిఒ శైలజ, ఐటిడిఏ ఎపిఒ నాగేశ్వరరావు, ఎస్ఆర్‌పి సుబ్బారావు, ఉపాధి హామీ, సోషల్ ఆడిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

పొన్నలూరు : పొన్నలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రికార్డు అసిస్టెంట్‌గా పని చేస్తున్న చేజర్ల సురేష్ బాబు ఇటీవల ఉత్తమ రికార్డు అసిస్టెంట్‌గా అవార్డు అందుకున్నారు. అందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.వెంకట్రావు అధ్యక్షతన సురేష్‌బాబును సోమవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ రాంబాబు, ప్రధానోపాధ్యాయుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మర్రిబోయిన శ్రీనివాసరావు,. ఎంపిపి కొండా బత్తిన మాధవరావు, జడ్‌పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ పాలడుగు కోటిబాబు, ఎంఇఒలు రవిచంద్రబాబు, హరిబాబు, వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు పాఠశాల సిబ్బంది, దాతలు ముండ్లమూరి వెంకటేశ్వర్లు, కొండపి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

దర్శి : దర్శి నియోజక వర్గంలోని పోలీసు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని 282 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి తగు ఏర్పాట్లు చేసేందుకు పోలీసు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ శివన్నారాయణ, డీటీ రవిశంకర్, దేవప్రసాద్, వైసిపి నాయకుడు వెంకటరవి, టిడిపి నాయకుడు వెంకటేశ్వర్లు, జనసేన నాయకుడు పాపారావు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందనలు

దర్శి : ఒంగోలులో గత 24న జాతీయ బాలికా దినోత్సవం జిల్లా స్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో మహిళ పాత్ర అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో తాళ్లూరు మండలం నాగంబొట్లపాలెంకు చెందిన ఎన్.శ్రీవల్లిక అనే విద్యార్థిని ప్రథమ స్థానం సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజలి తెలిపారు. ప్రథమ స్థానంలో నిలిచిన శ్రీవల్లికి ఉపాధ్యాయులు, డిఎంహెచ్ఓ రూ.2వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీవల్లిని అభినందించారు.

గ్రామీణ వైద్యుల సమావేశం

యర్రగొండపాలెం : గ్రామీణ వైద్యులు తమ పరిధికి లోబడి రోగులకు చికిత్స అందించాలని ఐటిడిఎ డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఒ, యర్రగొండపాలెం ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. గ్రామీణ వైద్యుల సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి, గ్రామీణ వైద్యుల సంఘం గౌరవాధ్యక్షుడు షేక్ వలీసాహెబ్, అధ్యక్షుడు పల్లెపోగు జాషువ, ప్రధాన కార్యదరి మల్లికార్జునరావు, కోశాధికారి పఠాన్ ఇస్మాయిల్ ఖాన్, కొమ్ము చిన్నబాబు, కోటా శాంసన్, మస్తాన్‌రెడ్డి, గురవయ్య, కోటి, కాటంరాజు తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వారితో రేపల్లె ఇన్‌ఛార్జి డాక్టర్ గణేష్

50 కుటుంబాలు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-చెరుకుపల్లి

నిజాంపట్నం మండలం ప్రజ్ఞం గ్రామ పంచాయతీకి చెందిన 50 కుటుంబాల వారు సోమవారం వైసీపీలో చేరారు. తెలుగుదేశం పార్టీని వీడి వీరందరూ రేపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గణేష్ ఆధ్వర్యంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలు గురించి, పార్టీ విధి విధానాలు నచ్చడంతో వీరందరూ పార్టీలో చేరినట్లు డాక్టర్ గణేష్ తెలిపారు. అందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేసనస్వామి, కేసనరామ్ గోపాల్‌ల ఆధ్వర్యంలో బెల్లంకొండ సాంబశివరావు, ఏమినేని కాళేశ్వరరావు, పద్యాల ఏడుకొండలు, కేసన రవీంద్రబాబు ఆధ్వర్యంలో వీరందరూ పార్టీలో చేరారు.

రేపు బాపట్లలో షర్మిల బహిరంగసభ

ప్రజాశక్తి-అద్దంకి

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని, ముఖ్యంగా ఈ నెల 7వ తేదీన సాయంత్రం బాపట్లలో జరిగే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల పాల్గొంటారని, కావున ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అభిమానులకు మాజీమంత్రి జెడి శీలం పిలుపునిచ్చారు. పట్టణంలోని బంగ్లా రోడ్‌లోని ఆర్అండ్‌బి బంగ్లాలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎం శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి జెడి శీలం ముఖ్య అతిథిగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి షర్మిల అధ్యక్షులుగా రావడంతో పూర్వ వైభవం వస్తుందని తెలిపారు. పిసిసి అధ్యక్షులు షర్మిలపై వైసీపీ నాయకులు వ్యక్తిగత దూషణలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. షర్మిలపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై రాష్ట్ర డిజిపిని కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రం విడిపోయి 10 సంవత్సరాలు అయినా గత తెలుగుదేశం ప్రభుత్వం, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఏనాడైనా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర అభివద్ధిపై, ప్రత్యేక హోదాపై ప్రశ్నించిన దాఖలు ఏవైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. ఆ పార్టీలు వారి వారి స్వార్థాల కోసం తప్ప రాష్ట్రానికి చేసిన మేలు ఏమీ లేదని తెలిపారు. ఇప్పటికైనా వ్యక్తిగత దూషణలు మానుకోవాలని వైసిపి నాయకులకు హితవు పలికారు. ఈ నెల 7వ తేదీన బాపట్లలో జరిగే పార్టీ బహిరంగ సభను నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానులు ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కోరే సురేంద్రనాథ్, ప్రకాశం, ఓ శ్రీనివాసరావు, కబలా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెడి శీలం

తహశీల్దారుకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న సిబ్బంది

భట్టిప్రోలు తహశీల్దారుగా సుభద్ర

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు మండల నూతన తహశీల్దాగా ఎం సుభద్ర సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఈమె నెల్లూరు జిల్లా ఉదయగిరి నుంచి భట్టిప్రోలుకు బదలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన దులుపుడి వెంకటేశ్వరరావు ప్రకాశం జిల్లా ఇంకొల్లుకు బదిలీ అయ్యారు. కాగా బాధ్యతలు చేపట్టిన సుభద్రకు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శివరామకృష్ణ, వీఆర్వోలు అంబటి ప్రసాదు, గ్రేసమ్మ, వినూష, రత్నాకర్, సురేష్, వెంకటేశ్వరరావు, పుల్లయ్య, కోటేశ్వరరావు, రాంబాబు, నజరున్నీసా, కార్యాలయ సిబ్బంది, మండల సర్వేయర్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

కర్లపాలెం ఎస్ఐగా జనార్ధన్

ప్రజాశక్తి-కర్లపాలెం

కర్లపాలెం నూతన ఎస్ఐగా జనార్ధన్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో ఈపురుపాలెంలో పని చేస్తూ బదిలీలో భాగంగా కర్లపాలెంలో సోమవారం ఛార్జ్ తీసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ శివయ్య కొరిశపాడు స్టేషన్‌కు బదిలీ అయ్యారు. విలేకరుల సమావేశంలో ఎస్ఐ జనార్ధన్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. మండల ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఏవైనా సమస్యలుంటే తన దగ్గరకు వస్తే త్వరతిగతిన పరిష్కరిస్తానని తెలిపారు.

10న జానపదాలు-జ్ఞానపదాలు గ్రంథావిష్కరణ

ప్రజాశక్తి-అద్దంకి

కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

విద్వాన్ జ్యోతి చంద్రమౌళి రచించిన 'జానపదాలు-జ్ఞానపదాలు' గ్రంథావిస్కరణ సభ అద్దంకిలో వెంకటేశ్వర ఆర్యవైశ్య కల్యాణ మండపం, గీతా మందిరంలో శనివారం ఉదయం 10 గంటలకు పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మెయిన్ రోడ్‌లోని ప్రియదర్శిని ఫర్నిచర్‌లో కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమా నికి రిటైర్డ్ ఆర్‌జేడి యు దేవపాలన, ప్రముఖ సాహితీ విశ్లేషకులు అన్నంనేని వెంకటరావు, మాజీ సర్పంచ్ చెన్నుపల్లి వెంకటేశ్వర్లు, చెన్నుపాటి రామాంజనేయులు, వారణాసి రఘురామశర్మ, భారతీయ జానపద కళాక్షేత్రం అధ్యక్షుడు చెన్నుపల్లి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంతలో అమ్మకాలు జరుపుకోండి

ప్రజాశక్తి-అద్దంకి

రైతులు పండించిన పంటలను ఎలాంటి రుసుం లేకుండా సంతలో అమ్మకాలు జరుపుకోవాలని స్థానిక మార్కెట్ యార్డు కార్యదర్శి ఫణిరావు రైతులను కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన యార్డు పాలకవర్గం నిర్ణయం మేరకు యార్డు ఆవరణలోని కూరగాయల సంతలో ఎక్కువగా వ్యాపారస్తులు, చిల్లర సరుకులు, పండ్లు, కూరగాయలు, ఫాన్సీ మొదలగు వస్తువులను అమ్మకాలు జరుపుతున్నట్లు కమిటీ దృష్టికి రాగానే కమిటీ నిర్ణయం మేరకు సంతను శుభ్రపరిచే నిమిత్తం తక్కువలో తక్కువ రుసుం రూ.50గా నిర్ణయించి వసూలు చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ రుసుం రైతులకు వర్తించదని సిబ్బందికి తెలిపారు. కావున రైతులు పండించిన కూరగాయలు, పండ్లను ఎలాంటి రుసుం లేకుండా వినియోగదారులకు అమ్మకాలు చేసుకోవచ్చని తెలిపారు.

ఆరోగ్య పరీక్ష ఫలితాలను అర్హులు ధ్రువీకరించాలి

ప్రజాశక్తి-బాపట్ల

జిల్లా కలెక్టర్‌కు అర్జీ అందిస్తున్న వినయ్‌రాజు

ఆసుపత్రుల్లో క్లినికల్ లేబరేటరీ, డయగ్నోస్టిక్ సెంటర్లలో, రక్త పరీక్షలు వంటి ఆరోగ్య పరీక్షలు చేసిన పత్రాలపై అర్హత గల పెథాలజిస్ట్ ధ్రువీకరించాలని చట్టం చెబుతున్నప్పటికీ బాపట్ల జిల్లాలో అమలు జరగడం లేదని ప్రజా సంఘాల నాయకులు సోమవారం స్పందనలో జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షులు కొచ్చర్ల వినయ్‌రాజు మాట్లాడుతూ రక్త పరీక్షలు, ఇతర పరీక్షల ధ్రువీకరణను పర్యవేక్షించాల్సిన జిల్లా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఈ చట్టాన్ని అమలు చేయడంలేదన్నారు. ఈ చట్టాన్ని కాపాడి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని స్పందనలో ఇచ్చిన అర్జీలో పేర్కొన్నట్లు వినయ్‌రాజు తెలిపారు. అర్జీ అందజేసిన వారిలో అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు గుదే రాజారావు పాల్గొన్నారు.

సంతనూతలపాడు తహశీల్దారుగా మీరావలి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

తహశీల్దారు మీరావలికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కార్యాలయ సిబ్బంది

సంతనూతలపాడు తహశీల్దారుగా ఎస్‌కె మీరావలి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నెల్లూరు జిల్లా కందుకూరు డిఏఓగా పనిచేస్తూ బదిలీపై సంతనూతలపాడుకు వచ్చారు. నూతనంగా తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన మీరావలిని పలువురు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో డీటి శాంతి, రీసర్వే డిటి రాజ్యలక్ష్మి, వీఆర్వోలు రవికుమార్, మరియకుమార్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ఎంపిడిఒ శ్రీహరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న సిబ్బంది

సంతనూతలపాడు ఎంపీడీవోగా శ్రీహరి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడు ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ఎం శ్రీహరిని సోమవారం పలువురు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఈఓఆర్‌డి జి రామకృష్ణ, పిఆర్ ఏఈ పి రవిబాబు, పంచాయతీ కార్యదర్శులు ఎన్ ప్రతాప్‌కుమార్, డి వెంకట్రావు, ఏ పెద్దబ్బాయి తదితరులు ఉన్నారు.

నిజాంపట్నం తహశీల్దారుగా నాగరాజు

ప్రజాశక్తి-నిజాంపట్నం

నిజాంపట్నం మండల తహశీల్దారుగా వై నాగరాజు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన నెల్లూరు జిల్లా సంగం మండల తహశీల్దారుగా పనిచేస్తూ ఎన్నికల విధుల్లో భాగంగా బదిలీపై నిజాంపట్నంకు వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన కె నెహ్రూబాబు నెల్లూరు జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దారు వై నాగరాజు మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి, అలాగే రెవెన్యూపరమైన సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. నూతన బాధ్యతలు చేపట్టిన తహశీల్దారును వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది, పలువురు కలిసి అభినందనలు తెలిపారు.

అంతిమ విజయం 'ఏలూరి'దే

ప్రజాశక్తి-పర్చూరు

మాట్లాడుతున్న నాయకులు

ప్రశాంతంగా ఉన్న పర్చూరులో ఎన్ని అలజడులు, అరాచకాలు సృష్టించినా, ఎన్ని కుట్రలు చేసినా అంతిమ విజయం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుదేనని, నియోజక వర్గంలో ఆమంచి కుట్రలు సాగవని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ జమాలుద్దీన్, కారంచేడు మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం అన్నారు. సోమవారం పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మైనారిటీ నాయకులతో కలిసి వారు విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలమైన నేతగా ప్రజాదరణ కలిగిన ఎమ్మెల్యే ఏలూరిని రాజకీయంగా ఎదుర్కోలేక వైసిపి ప్రభుత్వ పెద్దలు కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గత 12 ఏళ్లుగా పర్చూరు నియోజకవర్గ ప్రశాంత వాతావరణంలో అభివృద్ధిలో పరుగులు తీస్తోందన్నారు. ఏడాదికాలంగా వైసిపి ఇన్‌ఛార్జిగా వచ్చిన ఆమంచి కృష్ణమోహన్ ఆగడాలకు హద్దు లేకుండా పోయిందన్నారు. అందినకాడికి దోచుకుంటూ భయానక వాతావరణ సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఇసుక మైనింగ్, రేషన్ బియ్యం దోపిడీతో అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో పర్చూరు మండల అధ్యక్షుడు షేక్ శంషుద్దీన్, మైనార్టీ సెల్ సీనియర్ నాయకులు హుస్సేన్, రఫీ, గౌస్, మస్తాన్‌వలి, ఫారూఖ్, సుభాని, షేక్ అక్రమ్, మహమ్మద్ ఇషాక్, గంజం అల్ఫాస్, షేక్ మౌలాలి, రెహమాన్, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-అద్దంకి

రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా సోమవారం అద్దంకి ఆర్టీసీ డిపోలో డాక్టర్ శ్రీనివాస్ సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సంబంధిత విషయాలను వివరించి తగిన సలహాలు, సూచనలు అందజేశారు. అసిస్టెంట్ డిపో మేనేజర్ మెహబూబి, డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దారు బ్రహ్మయ్యకు శుభాకాంక్షలు చెబుతున్న సిబ్బంది

చెరుకుపల్లి తహశీల్దారుగా బ్రహ్మయ్య

ప్రజాశక్తి-చెరుకుపల్లి

చెరుకుపల్లి తహశీల్దారుగా ఆర్ బ్రహ్మయ్య సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీలలో భాగంగా ఈయన ప్రకాశం జిల్లా ఉలవపాడు తహశీల్దారుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు. కార్యాలయ సిబ్బంది, పలువురు అధికారులు, ప్రజలు కలిసి అభినందించారు. గతంలో తహశీల్దారుగా ఉన్న బి వెంకటేశ్వర్లు బదిలీపై నెల్లూరు జిల్లా వెళ్లారు.

ధర్నా చేస్తున్న పెన్షనర్లు

ఒకటో తేదీన పెన్షన్ ఇవ్వాలి

- ఎపిఆర్‌పిఎ గౌరవాధ్యక్షులు ఏవి.పుల్లారావు డిమాండ్

- కలెక్టరేట్ వద్ద పెన్షనర్ల ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రతి నెల ఒకటో తేదీన పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వాలని ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఏవి పుల్లారావు డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద సోమవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి.శేషయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రిలే నిరాహార దీక్షలను ప్రారంభించిన ఏవి పుల్లారావు మాట్లాడుతూ పెన్షనర్లకు పిఆర్‌సి బకాయిలను వెంటనే మంజూరు చేయాలన్నారు. ఇపిఎఫ్ పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.10 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని తెలియజేశారు. ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.శేషయ్య, సిహెచ్.రాంబాబు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఈ నెల ఎనిమిది వరకు కొనసాగుతాయని తెలియజేశారు. రిలే నిరాహార దీక్షలలో పెన్షనర్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి సంఘం నాయకులు టివిఆర్ సుబ్బారావు, కె.దేవదానం, జి.నరసయ్య ప్రసంగించారు. రిలేనిరాహార దీక్షలకు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు, గౌరవాఅధ్యక్షులు ఎస్.రవి సంఘీభావం తెలిపి.. ప్రసంగించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని..

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-బాపట్ల

సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు బాపట్ల కలెక్టరేట్ వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. సోమవారం జరిగిన ధర్నానుద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.పది వేల వేతనం, ప్రతి నెలా 5 లోపు మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రమాద బీమా రూ.10 లక్షలు, మెనూ చార్జీలు రూ.20 ఇవ్వాలని, వంటగ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. ధర్నా అనంతరం డిమాండ్స్‌తో కూడా వినతిపత్రాన్ని స్పందనలో డిఆర్‌ఓ పివి.రమణకు అందజేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా నాయకులు వెంకటేశ్వరమ్మ, కోటేశ్వరమ్మ, గీత, లక్ష్మి పాల్గొన్నారు.

అధికారులకు అర్జీ ఇస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు, నాయకులు

కలెక్టరేట్ వద్ద ధర్నా

ఒంగోలు కలెక్టరేట్: మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మధ్యాహ్న భోజన పథక జిల్లా కార్యదర్శి పి.కల్పన డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ మధ్యాహ్నం భోజనం పథక కార్మికులు సోమవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. కల్పన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారానికి రాకముందు పాదయాత్రలో తమ ప్రభుత్వం అధికారానికి వస్తే మధ్యాహ్నం భోజన పథకం పనిచేస్తున్న కార్మికులకు రూ.10 వేలు వేతనం ఇస్తానని, వారి సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి ఐదేళ్లు పూర్తి కావస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించాలని వేతనం రూ.10 వేలు, జగనన్న గోరుముద్దకు ఒక్కో పిల్లవాడికి మెనూ ఛార్జీలకు రూ.20 చొప్పున ఇవ్వాలన్నారు. గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, పథకం అమలుకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పచెప్పరాదన్నారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. వంట చేసేటప్పుడు అగ్ని ప్రమాదం జరిగిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు చనిపోతే మట్టి ఖర్చులు, దహన సంస్కారాలకు పేమెంటు ఇవ్వాలన్నారు. హైస్కూల్లో పనిచేస్తున్న వారికి వేతనం, సెలవులు ఇవ్వాలని, మెటర్నిటి బెనిఫిట్స్ కల్పించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్, రెండు నెలలకు ఒకసారి ఎంఈవోలు సమావేశపరచాలన్నారు. ఆరు సంవత్సరాల క్రితం జూనియర్ కాలేజీకి వండిపెట్టిన బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సంయుక్త కలెక్టర్‌కి అర్జీ ఇచ్చారు. కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన పథక కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు గురునాథం, జిల్లా కమిటీ సభ్యులు హనుమంతరావు, సుబ్బరత్తమ్మ, అంజమ్మ, మాణిక్యమ్మ, వెంకటేశ్వరమ్మ, లక్ష్మి, క్రాంతి, హైమావతి, కార్మికులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే రిలే దీక్షలు

విద్యుత్ కార్మిక సంఘాల పోరాట కమిటీ హెచ్చరిక

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 12 నుండి విజయవాడలో రిలే దీక్షలు చేపట్టనున్నట్లు విద్యుత్ కార్మిక సంఘాల పోరాట కమిటీ ప్రకటించింది. స్పందనలో కలెక్టర్‌కి డిమాండ్స్ నోటీసును ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి పంపమని కోరినట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జివి రాగయ్య తెలిపారు. విద్యుత్ రంగంలో ఉన్న అన్ని రకాల ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. సమాన పనులు చేస్తున్న కార్మికులకు జీతాల చెల్లింపులో ఉన్న వ్యత్యాసాలను సవరించాలని కోరారు. పీస్ రేట్ కార్మికులకు కూడా ఫిక్స్ శాలరీలు నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. ఎనర్జీ అసిస్టెంట్లను రెగ్యులర్ చేయాలన్నారు. అన్ని రకాల కార్మికులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒంగోలు రీజియన్ లో పెండింగ్‌లో ఉన్న పెయిడ్ హాలిడేస్ ను చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికుల పిఎఫ్ మొత్తాలను సరిజేయడంలో జరుగుతున్న జాప్యాన్ని అరికట్టాలని కోరగా తక్షణమే పరిష్కరించాలని ఎస్‌ఈని ఆదేశిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎస్‌పి

అర్జీలను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలి

ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్పందన అర్జీలు పునరావృతం కాకుండా సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ స్పందన కార్యక్రమం నిర్వహించారు. వరకట్న వేధింపులు, కుటుంబ సమస్యలు, భూవివాదాలు, ఆర్థికపరమైన లావాదేవీలు ఇతర సమస్యలతో మొత్తం 49 మంది అర్జీదారులు వారి సమస్యలను ఎస్పీకి విన్నవించుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు వారి సమస్యను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను కూలంకషంగా విని, వారి అర్జీలను పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలు పునరావృతం కాకుండా చట్టపరిధిలో విచారించి సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ టి వెంకటేశులు, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

అర్జీలకు నాణ్యమైన పరిష్కారం

- అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

- డయల్ యువర్ కలెక్టర్‌కి విశేష స్పందన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

'స్పందన' కార్యక్రమంలో వచ్చే అర్జీలపై వెంటనే స్పందించి, అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో సోమవారం " స్పందన" కార్యక్రమంలో కలెక్టర్ దినేష్ కుమార్, జెసి ఆర్. గోపాలకృష్ణ, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ లతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

డయల్ యువర్ కలెక్టర్‌కి విశేష స్పందన

తొలుత డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్ లో ప్రస్తావించిన వివిధ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వర రావు, ఝాన్సీ లక్ష్మి, జిల్లా పరిషత్ సిఈఓ బి.జాలి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

100 కుటుంబాలు టిడిపిలో చేరిక

పార్టీలోకి ఆహ్వానించిన దామచర్ల జనార్ధన్‌రావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడిపిలో చేరిన వారితో దామచర్ల జనార్ధన్

ఒంగోలు నగరంలో 46వ డివిజన్‌కి చెందిన వైసిపి, లోక్‌సత్తా పార్టీకి చెందిన సుమారు 100 కుటుంబాలు పార్టీని వీడి టిడిపిలో చేరాయి. స్థానిక టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పార్టీలో చేరిన వారికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ 2024 ఎన్నికలలో ఒంగోలు ఎమ్మెల్యేగా దామచర్ల జనార్ధన్‌రావు గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ ఒంగోలు అభివద్ధి కోసం మీరంతా పార్టీలోకి రావడం చాలా సంతోషకరమని తెలిపారు. రానున్న ఎన్నికలలో కష్టపడి పనిచేయాలని ఆయన సూచించారు. కాంత్ర మల్లికార్జున ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన వారిలో సంతనూతలపాడు లోకసత్తా పార్టీ నాయకులు వరికూటి రాము వరికూటి ప్రేమ్ చందు, వరికూటి వంశీ, తాళ్లూరి జయంత్ బాబు, వేమూరి ప్రేమ్ కుమార్, షేక్ సుభాని, కొప్పోలు చైతన్య ఉన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు యెండ్లూరి రవి, గుడ్లపల్లి సాయి జనార్ధన్, బొడ్డపాటి వెంకట్, గుంటూరు శ్రీహరి, నాయకులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేయండి: కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కారుణ్య నియామక పత్రాలు అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

కష్టపడి పనిచేసి విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని స్పందన హాల్లో 18 మందికి నిరుద్యోగులకు కారుణ్య నియామకాల పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఆర్టీసి, తర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ మరణించిన వారి వారసులకు వారి విద్యార్హతలను బట్టి ఉద్యోగ నియామక పత్రాలను కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ, కష్టపడి పని చేయాలని, ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవాలన్నారు. ఏ పని చెప్పినా చేయడానికి వీలుగా కార్యాలయానికి చెందిన ప్రతి అంశాన్ని నేర్చుకొని, బాధ్యతగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా నోడల్ అధికారిటి. ఉషారాణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి చిరంజీవి పాల్గొన్నారు.